## లారీలు లేక పేరుకు పోయిన ధాన్యం నిల్వలు

**హత్నూర ,మే 17,ప్రభాతవార్త :** వరి కొనుగోలు కేంద్రం నుండి ధాన్యంలో రైస్ మిల్లులకు తరలించడానికి లారీలు అందు బాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దనే రోజుల తరబడి పడి కాపులు గాయాల్సి వస్తుందని హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామానికి చెందిన పలువులు రైతులు ఆరోపిస్తున్నారు . ఒడ్లు ఆరబెట్టి రోజులు గడుస్తున్న రైస్ మిల్లులకు తరలించడానికి లారీలు అందుబాటు లేకపోవడంతో వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిలువలు పేరుకుపోయారని వారు తెలిపారు.



చీక్ మద్దూర్ లో పేరుకు పోయిన ధాన్యం నిల్వలు



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ధాన్యం కేంద్రాల్లో ... అన్నదాతల అవస్థలు

**చిన్నశంకరంపేట,మే 17,ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడ పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు నానా.. అవస్థలు పడుతున్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి లారీలు రాకపోవడంతో తూకం వేసిన బస్తాలు కేంద్రాల్లోనే నిల్వ ఉంటున్నాయి. మండల కేంద్రంలోని చెన్నాయిపల్లిలో ధాన్యం బస్తాలు తూకం చేసి 2,3 రోజులు గడుస్తున్నా లారీలు రావడం లేదని, లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాల వద్దే ఉంటున్నామని, ఆకాల వర్షాలు వస్తే మా పరిస్థితి ఎంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి లారీలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



చెన్నాయిపల్లిలో ధాన్యం బస్తాల వద్ద అన్నదాతలు



టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల చెక్కును అందిస్తున్న కలెక్టర్ హైమావతి

### విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే
## స్కూల్ స్టడీ మాత్రమే బేసిక్ ఫౌండేషన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలంటే బేసిక్ ఫౌండేషన్ స్కూల్ స్టడీ మాత్రమేనని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రక్రియలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు ధైర్యంగా నిలబడడం, మానసిక శారీరక సామర్థ్యాలు పెంపొందించడం నాయకత్వ లక్షణాలతో కూడిన మంచి విలువలను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఫలితాలు ఎలా వచ్చిన పర్లేదు బాగా చదివించాలని పరీక్షల్లో కాపీ మాత్రం కొట్టకూడదన్నారు. ఉన్నతమైన విలువలు అనేది విద్యార్థులకు ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు. టెన్త్‌లో 97 శాతం ఫలితాలు వచ్చాయంటే దాని వెనుక విద్యార్థుల, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అభినందించారు. చదువుతో పాటు ఆటలు, యోగ, కల్చరల్ అక్టివిటీస్ లాంటివి నేర్పించాలని వాటి ద్వారా వ్యక్తిగతంగా దృఢంగా ఉండడంతో పాటు నాయకత్వ లక్షణాలతో కూడిన సామర్థ్యాలు విద్యార్థులకు వస్తాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేయబోతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సైతం మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నట్లు తెలిపారు. అనంతరం టెన్త్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.10 వేల చెక్కును, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వచ్చే వారం 18 నుంచి 23 వరకు నిర్వహించే యువత-క్రీడల ప్రోత్సాహం సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవోలు, విద్యాశాఖ అ ధి కా రు లు, హెచ్ఎంలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్ రహదారిపై రామునిపట్ల వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

## పొద్దు తిరుగుడు పంట వెంటనే కొనుగోలు చేయాలి

**చిన్నకోడూరు, మే 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండల పరిధిలోని మాచాపూర్, మెట్టుపల్లి, చిన్నకోడూరు, విఠలాపూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నకోడూరు అల్లీపూర్ సొసైటీ ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 45 రోజులు గడిచిన కొనుగోళ్లు చేపట్టకపోవడంతో ఆగ్రహించిన రైతులు ఆదివారం మండల పరిధిలోని రాజీవ్ రహదారి రామునిపట్ల గ్రామం వద్ద రైతులు పెద్దయెత్తున్న బైటాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పొద్దుతిరుగుడు పంటను వెంటనే కొనుగోలు చేయాలని జై కిషాన్, జై జైవాన్ అంటూ పెద్దయెత్తున్న నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రానికి పంట తీసుకువచ్చి 45 రోజులు గడిచినా కొనుగోళ్లు మాత్రం చేయడం లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి పొద్దుతిరుగుడు పంట కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు ధర్మాజిపేట తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి వినయ్‌రెడ్డి, పుచ్చకాయల సురేందర్‌రెడ్డి, సంపంగి సంపత్, భాస్కర్‌రెడ్డి, సింగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బస్సు రాజు, మల్లారెడ్డి, ప్రభాకర్, కొత్త శంకర్, మల్లేశం, నర్సయ్య, బాలయ్య, రవి తదితరలు పాల్గొన్నారు. రాజీవ్ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టడంతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్ రైతులకు వద్దకు చేరుకొని శాంతింప చేశారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.



పోచమ్మ తల్లి వార్షికోత్సవానికి బోనమెత్తిన తక్కడపల్లి గ్రామ ప్రజలు

## బోనమెత్తిన తక్కడపల్లి గ్రామం

**సదాశివపేట, మే 17, ప్రభాతవార్త :**మునిపల్లి మండలంలోని తక్కడపల్లి గ్రామంలో వెలసిన పోచమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. మహిళలు సంప్రదాయ బోనాలను తలపై ఎత్తుకుని డప్పు, డోలు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.

ఆలయాన్ని స్థాపించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామస్తులందరూ కులమతాలకు అతీతంగా వేడుకల్లో పాల్గొని ప్రత్యేకత చాటుకున్నారు. ఉదయం రాజు పంతులు శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలు తమ ఇళ్ల నుంచి తెచ్చిన నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. ఆనవాయితీ ప్రకారం బగిలి పటేల్ ఇంటి నుండి ప్రారంభమైన బోనాల ఊరేగింపు గ్రామ వీధుల గుండా సాగి పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా హిజ్రాలు సైతం బోనాలు ఎత్తుకుని ఆటలు ఆడుతూ సందడి చేయడంతో పండుగకు మరింత ఉత్సాహం నెలకొంది. తర్వాత గ్రామస్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు పర్యవేక్షి ంచారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరులో దళిత మహిళకు అన్యాయం

**గజ్వేల్ టౌన్, మే 17 (ప్రభాతవార్త):** ఇందిరమ్మ ఇల్లు మంజూరులో దళిత మహిళకు అన్యాయం జరిగిందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి అన్నారు. గజ్వేల్ మండలం కోమటిబండకు చెందిన సుంచు శ్యామల ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఆశతో తాళిబొట్టు అమ్ముకొని వచ్చిన డబ్బుతో బేస్మెట్ నిర్మించుకోగా, అధికారులు బేస్మెట్ ఉంటే ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదని చెప్ప డంతో స్వయంగా తానే కూల్చేసినప్పటికీ ఇంత వరకు ఇల్లు మంజూరు చేయకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. భర్త, అత్త, మామను కోల్పోయి కొడుకుతో కలిసి ఉంటున్న శ్యామలకు ఉన్న పెంకుటిల్లు కాస్తా కూలిపోవడంతో ఎస్సీ సామాజిక భవనంలో నివాసముంటూ కాలమెల్లదీస్తుందని తెలిపారు. అధికారుల ఉదాసీనత వల్ల ఇబ్బందులు పడుతున్న దళిత మహిళ శ్యామలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.



దళిత మహిళ శ్యామల సమస్యను తెలుసుకుంటున్న ఏగొండస్వామి

### ఇందిరమ్మ ఇల్లు వరమైనా..
## కరెంటు స్తంభం శాపమైంది...!!

**షిఫ్టింగ్‌కు డీడీ కట్టినా కదలని విద్యుత్‌శాఖ అధికారులు...?**
**లంచం ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యమంటున్న నిరుపేద దంపతులు...**

**రామాయంపేట, మే 17, ప్రభాతవార్త :** అప్పుచేసి కట్టుకున్న గూటి మధ్యలో మృత్యు కుహరంలా నిలిచింది కరెంటు స్తంభం....ప్రభుత్వం వరమిచ్చిన ఇందిరమ్మ ఇల్లు.. "అధికారుల నిర్లక్ష్యానికి, లంచావతారానికి" బలవుతోంది....!! రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఓ నిరుపేద

**కుటుంబం కన్నీటి గాథ ఇది...**

రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన కట్ట మారుతమ్మ కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. కానీ ఇంటి మెట్ల మధ్యలో నిలిచిన కరెంటు స్తంభం వారి కలలకు అడ్డుగోడగా నిలిచింది.

**అప్పు చేసి ఇల్లు.... అడ్డుగా స్తంభం.....!!**

నిరుపేద కుటుంబానికి చెందిన మారుతమ్మ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఎన్నో ఆశలతో, లక్షల రూపాయలు అప్పు చేసి ఇంటి నిర్మాణం మొదలుపెట్టారు. అయితే ఇంటి మెట్ల మధ్యలో విద్యుత్ పోల్ ఉండటంతో పని మొదలుపెట్టకముందే సమస్య ఎదురైంది.

**డీడీ కట్టినా ఫలితం శూన్యం...**

విద్యుత్ అధికారులను సంప్రదించగా షిఫ్టింగ్‌కు రూ.7 వేలు డీడీ కట్టాలని చెప్పారు. చెప్పినట్లే డీడీ కట్టి పనులు ప్రారంభించామని బాధితురాలు మారుతమ్మ తెలిపారు. ఇప్పుడు ఇల్లు నిర్మాణం పూర్తి దశకు చేరింది. కానీ మెట్ల మధ్యలో స్తంభం ఉండటంతో ప్లాస్టింగ్, స్లాబ్ పై పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

**లంచం ఇస్తేనే షిఫ్టింగ్ అంటున్న వైనం...**

నెలలు గడుస్తున్నా స్తంభం తీయలేదు. అడిగితే ఇప్పుడు మళ్లీ రూ.30 వేలు ఇస్తేనే షిఫ్ట్ చేస్తామని అధికారులు డిమాండ్ చేస్తున్నారు అని మారుతమ్మ భర్త రామచంద్రం కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామసభలో చెప్పినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.

**బిల్లులు ఆగిపోతాయని భయం..**

సమయానికి స్తంభం తొలగించకపోతే ఇందిరమ్మ ఇంటి బిల్లులు ఆగిపోయే ప్రమాదం ఉందని, అప్పుల పాలై తాము రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సహృదయంతో ఇల్లు ఇస్తే, అధికారులు లంచాలకు వేధించడం ఏంటి...? ఇలాగే వేధిస్తే మాకు ఆత్మహత్యే శరణ్యం అని దంపతులు భోరున విలపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి కరెంటు స్తంభాన్ని వెంటనే తొలగించి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది. లేకుంటే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఇందిరమ్మ ఇంటి మెట్ల మధ్యలో ఉన్న కరెంటు స్థంభం చూపుతున్న బాధితులు

**అంచనా ఖర్చుల డబ్బులు కడితే షిఫ్ట్ చేస్తాం**
**... నిజాంపేట ఎఇ గణేష్ వివరణ..**

ధర్మారంలో స్థంభం ఉన్న స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మించారని, స్థంభం మార్చుడానికి బాధితుడు కేవలం 60 రూపాయల డీడీ చెలించారని నిజాంపేట విద్యుత్ శాఖ ఏఈ గణేష్ తెలిపారు. కాగా స్థంభం మార్చుడానికి కాంట్రాక్టర్‌తో ఎస్టిమేట్ (ఖర్చు అంచనా) వేయగా దాదాపు 11వేల రూపాయలు ఖర్చు అవుతుందని, ఈ విషయం బాధితునికి సైతం చెప్పామన్నారు. అట్టి ఖర్చు రూపా యలు చెల్లిస్తే వెంటనే స్థంభం షిఫ్ట్ చేస్తామని పేర్కొన్నారు. ఈ విషయం ఇటీవల గ్రామంలో జరిగిన గ్రామసభలో కూడా తెలిపామని ఆయన వివరించారు.

## వజ్రోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న మామిడి ప్రదర్శన

**ఉద్యాన పంటల విస్తరణకు రైతులు ముందుకు రావాలి**
**: హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**సంగారెడ్డి మున్సిపాలిటీ , మే 17, ప్రభాతవార్త :** ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహక పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల విస్తీర్ణాన్ని పెంచుతూ అధిక ఆదాయం పొందాలని హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. ఆదివారం సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, కార్యక్రమాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శనను పరిశీలించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫల పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో వివిధ రకాల మామిడి పండ్లను ప్రదర్శించగా, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల విస్తీర్ణం పెంపు కోసం రైతులకు అనేక ప్రోత్సాహక పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు విస్తరణ ద్వారా అధిక ఆదాయం పొందాలని సూచించారు. జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో సుమారు 16 వేల ఎకరాల్లో మామిడి సాగు జరుగుతోందని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ నాణ్యమైన మామిడి పండ్ల ఉత్పత్తి చేపడితే విదేశాలకు ఎగుమతులు చేసి అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఉత్తమ దిగుబడుల సాధనకు నాణ్యమైన మొక్కలు ఎంతో అవసరమని పేర్కొంటూ, ఫల పరిశోధన కేంద్రం ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల నాణ్యమైన మొక్కలను సంగారెడ్డి జిల్లా రైతులకు అందజేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఫల పరిశోధన కేంద్రం ఒక విలువైన ఆస్తిగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ పి. సురేష్, డాక్టర్ కె. వెంకటలక్ష్మి ్మ, డాక్టర్ బాబు, డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, శాస్త్రవేత్తలు మోనిక, నవీన్, నితీష్ కుమార్, ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణా అధికారులు, డ్రిప్ మరియు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



మామిడి ప్రదర్శనను తిలకిస్తున్న హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష



టీ జీ ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు

## పురస్కారాలు అందుకున్న విద్యార్థిని, విద్యార్థులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 17, ప్రభాతవార్త :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్య విజయోత్సవం వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

అలాగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అతిథుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు, మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యా సమన్వయ మండలి కార్యదర్శి లింబాజీ, బాలయ్య, తాజుద్దీన్, భీమగౌండ, వెంకటస్వామి, సిద్ధారెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రాల వద్ద కుప్పలు కుప్పలుగా పడి వున్న ధాన్యం

**ఇబ్బందులు పడుతూ పడిగాపులు కాస్తున్న రైతులు**
**లారీలను పంపి కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించండి**
**రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్**

**నర్సాపూర్ మే 17, ప్రభాతవార్త :** సంబంధిత అధికారుల లారీల ను పంపి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలించాలని, అదేవిధంగా కేంద్రాల నుండిధాన్యాన్ని తరలించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ధాన్యాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్, పీఏసీఎస్ అలాగే వివిధ కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తరలించకపోతే అకాల వర్షంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. లారీలు, హమాలీల కొరతతో కేంద్రాలలో ధాన్యం పేరుకుపోయిందన్నారు. లారీలను రైస్ మిల్లులకు తరలించిన అక్కడ అన్లోడ్ కాక బారులు తీరాయి అన్నారు. అలాగే కేంద్రాలకు టార్పాన్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్డీవో, తాసిల్దార్ స్పందించి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని కోరారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్న రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

## మురుగునీటి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం

**త్వరలో 10 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**అమీన్ పూర్ మే 17 ప్రభాతవార్త :** బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్షి ్మ నగర్, లక్షి ్మ సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడం మూలంగా వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్‌తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాంను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు



## పెద్ద శంకరంపేటలో వైన్స్ ముందు వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, మే 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట పట్టణంలోని శంకరంపేట వైన్స్ ముందు ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అశోక్ (40) శంకరంపేట వైన్స్‌లో మందు తీసుకొని పర్మిట్‌రూంలో మద్యం సేవించి అకస్మాత్తుగా మరణించడంతో పట్టణంలో కలకలం రేపింది. విషయం తెలుసు కున్న పోలీసులు ఏఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శంకరంపేట వైన్స్ ప్రధాన రహదారిపై ఉండడంతో వాహన చోదకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ పర్మిట్ రూంలోనే మద్యం సేవిం చడం వెంటనే అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.







కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

### పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు
## వెంటనే తగ్గించాలి

**కొమురవెల్లి, మే 17, ప్రభాతవార్త :** పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని పోలీసుబొమ్మ వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లా డుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ధరలు పెంచడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజానీకంపై భారం పడుతుందన్నారు. కేంద్ర సర్కార్ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సార్ల యాదయ్య, తాడూరి ప్రశాంత్, ఆరుట్ల రవీందర్, లింగంపల్లి మల్లయ్య, తాడూరి నరేష్, తాడూరి దాసు, పాకనాటి బాలు, తాడూరి భరత్‌కుమార్, కానుగుల రాజు, గాంధారి శ్రావణచారి, ఆరుట్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట, మే 17, ప్రభాతవార్త:** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొడుపాకశివారులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన బేగరి ప్రేమయ్య( 45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని నెలలుగా మద్యానికి బానిస కావడంతో తరచు భార్య, భర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటూ ఉండేవి. శనివారం రాత్రి ప్రేమయ్య అతిగా మద్యం సేవించి ఇంటికి వెళ్లడంతో భార్య భర్తల మధ్య గొడవ కావడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఇంటినుండి పోతుండడంతో కూతుళ్ళు పట్టుకొని వచ్చి కూర్చోపెట్టగా బహిర్ భూమికి వెలుతానని చెప్పిబయటకువెళ్ళి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడ్డాడు. ఎంతకూ భర్త రాలేదని గమనించున భార్య పిల్లలు వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లగా ఉరి వేసుకున్న తండ్రిని గమనించిన కుటింబీకులు స్థానికుల సహాయంతో చెట్టునుండి దింపి చూడగా ఉరిపి ఉండడంతో ఆటోలో మెదక్ ఆసుపత్రికి తరలిస్తుండగా నాగ్సాన్ పల్లి శివారులో మృతి చెందినట్లు పేర్కొన్నారు .వెంటనేపాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికితరలించి మృతుడి కుటింబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడికి భార్య సునీత,ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు.

## ఏప్ సెట్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 17, ప్రభాతవార్త :**
ఆదివారం విడుదలైన ఏప్ సెట్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతి కనబరిచారని సంగారెడ్డిలో ఆంటోని సెయింట్ ఆంథోనీస్ కళాశాల చైర్మన్ సల్మాన్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. పది వేల లోపు మూడు ర్యాంకులు, 20 వేల లోపు 8 ర్యాంకులు 30 వేల లోపు 22 ర్యాంకులు సాధించారని తెలిపారు

## వరి కొనుగోలు పై సమీక్ష సమావేశం



తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి

**వెల్దుర్తి., మే 17, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం నాడు వరి ధాన్యం కొనుగోలు గూర్చి ఐకెపి. పిఏసిఎస్. గ్రామ పాలన అధికారులు. సెంటర్ ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో గల అన్ని సెంటర్ల ధాన్యం తుకం అయినదా. ధాన్యం సెంటర్లలో జాప్యం. హమాలీల కొరత. లారీలు మరియు రైస్ మిల్లర్ల సకాలంలో ధాన్యం బస్తాలు తీసుకున్నారా లేదా అని దానిపై ఆరా తీశారు. వెల్దుర్తి మండలం లో నాలుగు రైస్ మిల్లులు ఉన్నాయని వాటికి మెదక్ పౌరసరపాల శాఖ నుండి ఎన్ని క్వింటాలు ధాన్యం తీసుకొనుటకు ఉత్తర్వులు ఇచ్చారని. వాటి ప్రకారం నేటి వరకు ఎంత ధాన్యం తీసుకున్నారు అనే విషయాన్ని తెలుసుకున్నారు. అలాగే ప్రతి మిల్లర్లకు ఇచ్చిన కెపాసిటీ బట్టి ధాన్యాన్ని కచ్చితంగా తీసుకొనుటకు తెలియజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్క రైస్ మిల్లు యజమాని మండలంలో అందరి రైతులకు సంబంధించిన ధాన్యాన్ని పరిగతన తీసుకొనుటకు తెలియజేయడం జరిగింది అన్నారు. అలాగే కొద్ది రోజుల్లో వర్షం వచ్చే సూచనలు ఉన్నందున సెంటర్ ఇన్చార్జిలకు ధాన్యం తూకంలో త్వరగా చేసి మిల్లులకు పంపిచ్చుటకు ఆదేశాలు జారీ చేసామన్న రూ. రైస్ మిల్లు ధాన్యం తీసుకొని ఈడల వారిపై కఠిన చర్యలు తీసుకున్నటకు. వారి యజమాన్యంపై బైండోవర్ కేసులు నమోదు చేయుటకు హెచ్చరించినారు. అస్సల్పూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని శ్రీ బాలాజీ రైస్ మిల్లు. అలాగే వెల్దుర్తిలో గల మహా గణపతి రైస్ మిల్లు ఆర్డీఓ జయచంద్ర రెడ్డి పరిశీలించి రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వచ్చిన లారీలు ఎట్టి పరిస్థితుల్లోనూ త్వరగా కాల్ చేసి పంపించేందుకు సహకరించాలని మిల్లు యజమానులను కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్. ఆర్ఐ నర్సింగ్ యాదవ్. ఏఎస్ఐ. తదితరులు పాల్గొన్నారు.

## పనిబంద్ కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరణ



**చేవెళ్ల, మే 17, ప్రభాతవార్త :** భవన నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్, కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ పనిబంద్ కార్యక్రమం చేపట్టినట్లు సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్తఫా, తెలిపారు. ఆదివారం చేవెళ్లలో పనిబంద్ కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులకు కార్మిక శాఖ నుండి శాశ్వత గుర్తింపు కార్డు ఇవ్వాలని, 55సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ప్రతి నెల రూ.3వేల, ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సదుపాయం కల్పించాలని, ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ మెటిరియల్ దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసు నమోదు చేయాలని, మెటిరియల్ స్క్రాప్పు దుకాణదారులు కొనుగోలు చేయరాదని డిమాండ్‌చేశారు. ఫ్యూచర్ సిటీలో భవన నిర్మాణ సంఘానికి 2 ఎకరాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ కూలీ 20 నుంచి 30కి పెంచేలా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు క్రిష్ణ, జనరల్ సెక్రటరి చంద్రమోహన్, సభ్యులు అజీంపాషా, మహేష్, వెంకటయ్య, శేఖర్, సమయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం జరగాలి

**షాబాద్, మే 17, ప్రభాతవార్త :** ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారి త్యాగాలను అధికారికంగా గూరవించడానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలో జీవో నెంబర్ 679 ద్వారా ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని టీజేఎస్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జి నాగని రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రమేష్, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి అధ్యక్షులు పాండుగౌడ్ ఆద్వర్యంలో మొయినాబాద్ మం దల్ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళ్లు అర్పించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యం గా ప్రొఫెసర్ కోదండరాం గారికి స్థానం కల్పించడం సంతోషకరమన్నారు. కమిటీ కాలయాపన లేకుండా నిష్పక్షపాతంగా, నిజమైన తెలంగాణ ఉద్యమకారులందరిని గుర్తించి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎంసెట్ ఫలితాలలో మెరిసిన ఆణిముత్యాలు





**కేశంపేట, మే 17, ప్రభాతవార్త:** ఆదివారం వెలువడిన ఎంసెట్ ఫలితాలలో జిల్లా స్థాయిలో విజయం సాధించిన కేశంపేట్ మండలం పరిధిలోని తొమ్మిది రేకుల ఎక్లాస్కం పేట విద్యార్థులు. కేశంపేట మండల పరిధిలోని 9రెట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ బీసా కవితా కరుణాకర్ రెడ్డి కుమారుడు హరితేజ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 173 వ ర్యాంకు సాధించాడు, కేశంపేట మండల పరిధిలోని ఎ క్లాస్ కాన్ పేట గ్రామానికి చెందిన ఎలుగన మోని సాయి వల్లభ్, 2019 మార్కులు సాధించి విజయం సాధించారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా గ్రామస్తులు ఆనందం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు మాట్లాడుతూ పట్టుదలతో క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని లక్ష్యం పెట్టుకొని విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన ఊరికి మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు.

## యోగా మన ఆయుధం అయితే...ఆరోగ్యం మన బానిస అవుతుంది

**-కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్**

**గజ్వేల్ టౌన్, మే 17 (ప్రభాతవార్త):**
యోగా మన ఆయుధం అయితే ఆరోగ్యం మన బానిస అవుతుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భారత్ నగర్‌లోని గోదాం వద్ద గల వినాయక మండపంలో యోగా గురూజీ దేవసాని అనిత, కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అంటే ఉదయం చేసే ఒక మంచి ప్రక్రియ అని, మన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అని చేసే ఒక చిన్న ప్రయత్నం అన్నారు. ఈ రోజుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా కష్టమైందని, వేసవి సెలవుల సందర్భంగా మహిళలు, పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యోగా, మెడిటేషన్ చేయడం వల్ల మానసిక వత్తిడి తగ్గుతుందని, బిపి, షుగర్‌లను కంట్రోల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు, పురుషులు

వ్యాస మహర్షి యోగా బృందం గురూజీ నాగభూషణం, ఆనంద్, నాగేందర్, రాజు, నవీన్, కృష్ణమూర్తి, రవి, భూపతి, రాము, రాంప్రసాద్, కైలాస రాజు, ప్రభు, కిషన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

**నర్సాపూర్ మే 17, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలో ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును నిర్వహించడం అభినందనీయమని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ కళాశాల మైదానంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో మొట్టమొదటిసారిగా క్యాంపు ప్రారంభమైంది. ఈ ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ను మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ రాజేందర్ రెడ్డి కౌన్సిలర్లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా నర్సాపూర్ పట్టణంలో ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో పట్టణంలోని యువకులందరూ ఉచితంగా ఈ క్రికెట్ కోచింగ్ క్యాంపు లో చేరి క్రికెట్ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కోచింగ్ లో క్రికెట్ పై పట్టు సాధించి ఎదిగి నర్సాపూర్ పట్టణానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ లో నిర్వహించిన ఈ ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపుకు యువకులు హాజరై క్రికెట్ లో నైపుణ్యాన్ని సాధించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ



నర్సాపూర్ లో ఉచిత సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ ప్రారంబిస్తున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్,వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, తదితరులు

రాజు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, జిల్లాక్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి స్థానిక అకాడమీ నిర్వాహకులు అహ్మద్, ఎమ్మెస్ అకాడమీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్, నిరంజన్ దాస్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, నాయకులు అజ్మత్, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

## తూంకుంటలో ఉచిత వైద్య శిబిరం

**పేదలకు ఆరోగ్య సేవలు అందించటానికి ఉచిత వైద్య శిబిరాలు**

**శామీర్‌పేట, మే 17, ప్రభాతవార్త:**
పేదలకు ఆరోగ్య సేవలు అందించటానికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేదలు ఈ ఉచిత ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎక్స్ హాస్పిటల్ డాక్టర్ కృష్ణ కోరారు. ఆదివారం శామీర్‌పేట డివిజన్ తూంకుంటలోని డబుల్‌బెడ్‌రూమ్స్ నివాసం ఉంటున్న పేద ప్రజల కోసం ఉచిత ఆరోగ్య శిభిరాన్ని ఆర్ఎక్స్ హాస్పిటల్ యాజమాన్యం వారు నిర్వహించారు. దీనిలో పలు రకాల పరీక్షలు చేసి ఉచితంగ మందులను రోగులకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆర్ఎక్స్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 200మందికి వైద్య సేవలు అందించారు. బిపి, షుగర్, థైరాయిడ్, గర్బసంచి తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగ పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.గణేశ్‌నాయక్, చంద్రశేఖర్, నర్సింగ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మా, ఫరీద్, అనిల్‌కుమార్, కిరణ్, లక్ష్మణ్‌సింగ్, అక్బర్, మణికంఠ, రాజ్ కుమార్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.




తూంకుంటలో డబుల్‌బెడ్‌రూమ్స్ నివాసుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య సేవలు అందిస్తున్న దృశ్యం

## జర్నలిస్టుల ప్లాట్లపై కన్నేస్తే ఖబడ్దార్..!

**దమ్మాయిగూడ, మే 17. ప్రభాతవార్త:**
దమ్మాయిగూడ పరిధిలోని సర్వే నంబర్ 538లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లను ఎవరూ అమ్మరాదని, కొనరాదని హెచ్చరిస్తూ జర్నలిస్టుల కాలనీలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కీసర తహసీల్దార్ పి. యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ బోర్డులను ఏర్పాటు చేశారు.




కీసర తహసీల్దార్ పి.యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.



కీసర తహసీల్దార్ పి.యాదగిరి రెడ్డి

ఈ బోర్డుల్లో ప్రభుత్వం జర్నలిస్టులకు జారీ చేసిన పట్టాలను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ము కేటాయించిన ప్లాట్లపై ఎలాంటి లావాదేవీలు జరిపినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇటీవల కొంతమంది భూకబ్జాదారులు జర్నలిస్టుల కాలనీలోని ఖాళీ ప్లాట్లపై కన్నేసి ఆక్రమణలకు ప్రయత్నిస్తున్నారని. స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాట్ల రక్షణ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అధికారులు అప్రమత్తమై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన భూములను కాపాడేందుకు తహసిల్దార్ మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.




అంబేద్కర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతున్న నర్సింగ్‌రావు, అరుణ్‌కుమార్

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**ఘట్‌కేసర్, మే 17, ప్రభాతవార్త:** అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతోనే సమాన హక్కుల భారతావని ఏర్పడిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బక్కని నర్సింగ్‌రావు అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్దభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 266వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ డిసిసి కార్యదర్శి నర్సింగ్‌రావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కులవ్యవస్థను దృష్టిలో పెట్టుకొని దేశ స్థితిగతుల కారణంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింగ్‌రావు అంబేద్కర్ అందించిన సేవలను, పోరాటాలను తెలియజేస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అంటరానితనం నిర్మూలనకు అలుపెరుగని పోరాటం చేసి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని దేశప్రజలకు అందించిన అంబేద్కర్ నేటితరం విద్యార్థికి ఆదర్శమని తెలిపారు. 1936 మే 15న అంబేద్కర్ జాత్‌పాత్ తొడక్ మండల్ ప్రసంగం కోసం కుల నిర్మూలన (అన్నిలేషన్ ఆఫ్ క్యాస్ట్) రచించారని అరుణ్‌కుమార్ ఈసందర్భంగా అంబేద్కర్ రచన ప్రసంగాన్ని వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మీసాల మల్లేష్, మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, నాయకులు ఇరిటం శ్రీనివాస్, ఉట్కూరి అశోక్‌గౌడ్, కె.నర్సింగ్‌రావు, గుర్జకుంట నర్సింహ్మా, ఎం.నర్సింగం, వడ్‌కుమార్, సంతోష్, బి.కిరణ్, జి.రమేశ, బి.కుమార్, ఎం.పెంటయ్య, కె.రమేష్, కడప రవీందర్, నర్సింగ్‌రావు, లాజర్, నవీన్‌కుమార్, కృష్ణంరాజు, నవీన్‌చంద్ర, యెల్లేశ్, సి.ఉపేందర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సి కార్పొరేషన్ లబ్దిదారులకు ఇంటర్వ్యూలు

**ఎంపిడిఓ మహమ్మద్ మొజాం హుస్సేన్**

**నర్సాపూర్ మే 17, ప్రభాతవార్త :** 2025-26 సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు బ్యాంక్ అధికారుల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో మహమ్మద్ మొజాం హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందరూ ఒక సెట్ జిరాక్స్ కాపీలు మరియు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని సూచించారు.

## కళ్ల దానంతో మరో ఇద్దరికి వెలుగు అందించిన తోష శ్రావణ్

**కొల్చారం మే 17 ప్రభాతవార్త :** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన తోష శ్రావణ్ కుటుంబ కలహాల నేపథ్యంలో విషం సేవించి మృతి చెందిన విషయం తెలిసిందే. మానవతా దృక్పథంతో ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకొని, గాంధీ ఆసుపత్రిలో గ్రామ పెద్దల సమక్షంలో శ్రావణ్ రెండు కళ్లను ఎల్వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్‌కు దానం చేశారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, అవయవ దానంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి మరణించిన తర్వాత కూడా తన అవయవాలతో మరొకరికి కొత్త జీవితం ఇవ్వవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రావణ్ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.అలాగే క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో అమూల్యమైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవద్దని సూచించారు. ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుందని, ధైర్యం కోల్పోకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో మాట్లాడి సమస్యలను ఎదుర్కోవాలని అన్నారు. ప్రాణం తీసుకోవడం ద్వారా మనపై ఆశలు పెట్టుకున్న వారిని బాధలో ముంచొద్దని, ప్రతి ఒక్కరూ జీవితాన్ని సక్రమ మార్గంలో నడిపిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ 10వ వార్డు సభ్యుడు తోషా నవీన్ కుమార్, మాజీ వార్డు సభ్యులు అరికెల శ్రీనివాస్, అరికెల వసంత, ప్రవీణ్, అరికెల ఎగొండ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు మహేష్, కొల్చారం హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కొల్చారం, మే 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ అహ్మద్ మోహియోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోష శ్రవణ్ కుమార్, స్రవంతి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. కుటుంబ సమస్యల కారణంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో సుమారు 20 రోజుల క్రితం జరిగిన గొడవ అనంతరం స్రవంతి పిల్లలను వదిలి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో శ్రవణ్ కుమార్ తీవ్ర మానసిక వేదనకు గురయ్యాడు.

ఈ నెల 15న బయటకు వెళ్తున్నానని తన నాయనమ్మ మరియమ్మకు చెప్పి వెళ్లిన శ్రవణ్ కుమార్, అదే రోజు గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే 108 అంబులెన్స్‌లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉద్యమకారుల కమిటీని స్వాగతిస్తున్నాం

**మొయినాబాద్, మే 17, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పోరాడిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పాండు గౌడ్ అన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తాలో రంగారెడ్డిజిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కుమారి రమేష్ ఆధ్వర్యంలో



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి అధ్యక్షుడు మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు అడ్వకేట్ గడ్డం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు గడిచినా ఉద్యమకారులను గత ప్రభుత్వం సరైన విధంగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేక మంది ఉద్యమకారులు ఇప్పటికీ గుర్తింపు, సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా ఆ కమిటీలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను సభ్యుడిగా చేర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కమిటీ సభ్యులు పక్షపాత రహితంగా రాష్ట్రవ్యాప్తంగా విచారణ చేపట్టి, ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల దళితపురం అధ్యక్షులు కే సునీల్ యు ఎఫ్ అధ్యక్షులు మైపాల్ కేబుల్ రాజు పలువురు తెలంగాణ ఉద్యమకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో నాయుడు గురుస్వామి సంస్మరణ సభ

**సదాశివపేట ,మే 17, ప్రభాతవార్త :** శ్రీ అయ్యప్ప దేవాలయంలో కీర్తిశేషులు నాయుడు గురుస్వామి సంస్మరణ సభను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట సంగారెడ్డి ప్రాంతాలకు చెందిన గురుస్వాములు పాల్గొని నాయుడు గురుస్వామి అయ్యప్ప భక్తి ప్రచారం, సేవా కార్యక్రమాలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గురుస్వాములు మాట్లాడుతూ నాయుడు స్వామి సేవా భావం, భక్తి, అయ్యప్ప మాలధారులకు అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో గోనె శంకర్, ఆర్ఐ సుధాకర్, చింత గోపాల్, ఒడెల రవీందర్, చెన్నాకర్, డాకూరి అశోక్ గౌడ్, ఒడెల విలాస్, అమ్రాధి రాచన్నతో పాటు నాయుడు గురుస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సంస్మరణ సభ నిర్వహించిన అయ్యప్ప సేవా సమితి

## నాయుడు గురుస్వామి మరణం అయ్యప్ప స్వాములకు తీరని లోటు

**సదాశివపేట, మే 17 (ప్రభాతవార్త):** నిరంతరం అయ్యప్ప నామస్మరణలో మునిగిపోయే నాయుడు గురుస్వామి అలియాస్ ఉప్పల కృష్ణమ నాయుడు అకాల మరణం అయ్యప్ప భక్తులకు తీరని లోటని సదాశివపేట అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనె శంకర్ గురుస్వామి అన్నారు. సదాశివపేటలోని అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నాయుడు గురుస్వామి సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం అయ్యప్ప దీక్ష ముగిసిన అనంతరం తన స్వగ్రామానికి వెళ్లిన నాయుడు గురుస్వామి మార్చి 23న జరిగిన రోడ్డు ప్రమాదంలో పరమపదించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన ఆయన సదాశివపేటలోని ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్‌లో పర్మినెంట్ ఉద్యోగిగా పనిచేశారని, అనంతరం ఉద్యోగాన్ని వదిలి కొబ్బరి బొండాల వ్యాపారం చేపట్టడంతో"కొబ్బరి బొండం నాయుడు"గా అందరికీ సుపరిచితుడయ్యారని గుర్తుచేశారు.అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తితో గత 33 సంవత్సరాలుగా నిరంతరం అయ్యప్ప మాల ధరించి భక్తి మార్గంలో నడిచారని తెలిపారు. సదాశివపేట నుంచి కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు సుమారు 1400 కిలోమీటర్ల దూరాన్ని ఐదు సార్లు పాదయాత్రగా పూర్తి చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా 15 సార్లు 108 రోజుల దీక్ష మాలధారణ చేసి భక్తుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.

నాయుడు గురుస్వామి పాడే అయ్యప్ప కీర్తనలు, భజనలు అనేక మంది భక్తులను ప్రభావితం చేశాయని, ఆయనను అనుసరించి భక్తి మార్గంలో నడిచిన స్వాములు ఎంతోమందని పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులందరికీ ఆయన ఒక మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన అకాల మరణం సదాశివపేట, సంగారెడ్డి ప్రాంతాల అయ్యప్ప భక్తులకు తీరని లోటుగా మిగిలిపోయిందని భావోద్వేగంతో తెలిపారు.

ఈ సంస్మరణ సభలో సంగారెడ్డి, సదాశివపేట ప్రాంతాలకు చెందిన అయ్యప్ప గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు సుధాకర్ గురుస్వామి, చింత గోపాల్, ఒడెల రవీందర్, చెన్నాకర్, డాకూరి అశోక్ గౌడ్, విలాస్, అమ్రాధి రాచన్న తదితరులతో పాటు నాయుడు గురుస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


రైతులకు జనుము విత్తనాలు అందచేస్తున్న సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి

## రసాయనం వద్దు-ఆర్గానిక్ ముద్దు

**రామచంద్రాపురం, మే 17, ప్రభాతవార్త:** రైతులు రసాయన ఎరువులను వినియోగించకుండా ఆరద్గానిక్ వైపు వెళ్లాలని సొసైటీ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం వెలిమలలోని రైతువేదికలో రైతులకు జనుము విత్తనాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పొలంలో జనుము వేసి భూమి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాల్సి న అవసరం రైతులపై ఉందన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటే పంటల దిగుబడి అధికంగా అందుకోవడం తథ్యమన్నారు. జనుము 40 కిలోల బస్తా 50 శాతం సబ్సిడీపై 3110 రూపాయలకు అందుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసాద్, డైరెక్టర్ మోహన్‌రెడ్డి, అల్లావుద్దీన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌పిఐ(ఏ) పార్టీ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కొంపల్లి ప్రభుదాస్

## దళితుల హక్కుల రక్షణకై ఆర్ పి ఐ (ఏ) పార్టీ పోరాటం

**హుస్నాబాద్ రూరల్, మే 17, ప్రభాతవార్త:** బహుజనుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం జిల్లాలో ఆర్ పి ఐ (ఏ) పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తామని పార్టీ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కొంపల్లి ప్రభుదాస్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్‌పిఐ(ఏ) పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా, ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి నాయకులు ఆర్‌పిఐ(ఏ) పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన నాయకులను వివిధ బాధ్యతల్లో నియమిస్తూ ప్రజా సమస్యలు, దళిత బహుజనుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా నియమితులైన ఆరె కిశోర్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దళిత బహుజనులను ఏకం చేసి రాజకీయాధికార దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. జాతీయ అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నూతన కమిటీలను ప్రకటించారు. సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా ఆరె కిశోర్, జిల్లా కోకన్వీనర్లుగా వేల్పులమహేష్ బాబు, మంద వంశీ, హుస్నాబాద్ మండల కన్వీనర్‌గా సుంకె రమేష్, భీమదేవరపల్లి మండల కన్వీనర్‌గా దేగల మహేందర్ నియమితులయ్యారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ పి ఐ (ఏ) పార్టీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్‌గా ఆరె కిశోర్

**హుస్నాబాద్ రూరల్, మే 17, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఆర్ పి ఐ (ఏ) పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో పార్టీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్‌గా నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన ఆరె కిశోర్‌ను నియమించారు. ఈ నియామకాన్ని పార్టీ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కొంపల్లి ప్రభుదాస్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం జిల్లాలో గ్రామస్థాయి నుంచి నాయకత్వాన్ని తయారుచేస్తామని తెలిపారు. దళిత బహుజనుల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆరె కిశోర్ నెల రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్‌పిఐ(ఏ) జాతీయ అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే సమక్షంలో పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తానని ఆరె కిశోర్ తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆత్మీయసమ్మేళనంలో పూర్వ విద్యార్థులు.

## 20ఏళ్లకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నారాయణఖేడ్, మే 17 ప్రభాతవార్త :** జడ్పీహెచ్ఎస్ సంజీవన్‌రావుపేట్‌లో 2005,06 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బ్యాచ్ విద్యార్థులు తమ పదవ తరగతి వీడుకోలులో అనుకున్న విదంగానే 20 సంవత్సారాల తరువాత రీ యునియన్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, విద్యా బుద్దులు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

**కొండపాక, మే 17, ప్రభాతవార్త:**
జుగామ గ్రామ పంచాయతీ వర్కర్ల్ జీతాలు పెంచి జిఒ నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ॥ 26 వేలు చెల్లించాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డిజిల్ ధరలను పెంచి సమాన్య మనవుడిపై పెను భారం మోపుతుందని మండి పడ్డారు. పెంటిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని అయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి బర్మా కొమురయ్య, కోశాధికారి జాలిగామ ప్రభాకర్, నాయకులు దబ్బెటసుధాకర్, దాసరి రాజు, తలారి ఐలయ్య, దున్న మణెమ్మ, లచ్చవ్వ, పుష్ప, లావణ్య, భాగయ్య, అకారం రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌నర్సయ్య

# సామాన్య ప్రజల నడ్డి విరిచిన కేంద్ర సర్కార్

**చిన్నకోడూరు, మే 17, ప్రభాతవార్త :**
దేశ వ్యాప్తంగా బగ్గుమన్న పెట్రోల్, డీజిల్ ధరలతో మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అరుకాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర సర్కార్ ఇంధనం ధరలు పెంచబోమంటూనే లీటర్‌పై ఏకంగా రూ.3 పెంచి సామాన్యుల నడ్డి విరిసిందన్నారు. రాజకీయా లబ్ది కోసం 5 రాష్ట్రాల్లో ఎన్నికలు అయ్యే వరకు వేచి చూసిన మోడీ సర్కార్ అమాంతం ధరలు పెంచి సామాన్యులకు తీరని అన్యాయం చేసిందన్నారు.పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రశాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కోనేటీ కర్ణాకర్, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గుంజ రాజేందర్, మండల వైస్ ప్రెసిడెంట్ జేరిపోతుల బాబు, సీనియర్ నాయకులు ఉడుత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకర్లకు సన్మానం


విద్యార్థినికి జ్ఞాపికను అందిస్తున్న విద్యాధికారి రవీందర్ రెడ్డి

**హుస్నాబాద్ టౌన్, మే 17, ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-2026లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఏడవ రోజు సందర్భంగా హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను ఘనంగా సన్మానించారు. ఆదివారం సిద్దిపేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థినులను మరియు వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ ప్రథమ సంవత్సర విద్యార్థిని ఎం. సంగీత 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించగా, హెచ్ఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లకావత్ తేజస్విని 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు పొందింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని సూచించారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. లలితతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

## ఇంటిముందు చెత్త వేయడంతో ముదిరిన వివాదం-కొడుకుకు కత్తిపోట్లు

**చికిత్స కోసం సిద్దిపేట జనరల్‌అసుపత్రికి తరలింపు**
**కేసు నమోదు చేసిన పోలీసులు**
**కొండపాక, మే 17, ప్రభాతవార్త:**
ఇంటిముందు చెత్త వేయడంతో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగి తండ్రి కొడుకుకు కత్తిపోట్ల వరకు దారితీసిన సంఘటన కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో అదివారం ఉదయం చోటు చేసుకుంది. త్రి టౌన్ సిఐ లక్ష్మీబాయి తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన బాధితురాలు దుర్కనాల వసంత త్రి టౌన్ పోలీస్ సేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు. ఫిర్యాదుదారురాలు వసంత ఇంటిముందు తన ఇంటిపక్కన నివాసం ఉంటున్న దుర్కనాల అంజవ్వ చెత్త వేయడంతో అమెను చెత్త ఎందుకు వేస్తున్నవని ప్రశ్నించడంతో అమె ఘర్షణకు దిగడంతోపాటు దూషించిందని తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన అంజవ్వ భర్త దుర్కనాల రాజయ్య దూషించి ఫిర్యాదుదారురాలిపై దాడి చేశాడని, అదే క్రమంలో రాజయ్య కుమారుడు రమేష్ కత్తితో అక్కడకు వచ్చి ఫిర్యాదుదారురాలు వసంత భర్త రాజేశ్వర్‌రావును, అతని కొడుకు అనిల్‌పై కత్తితో దాడి చేశాడని వివరించారు. ఈ దాడిలోరాజేశ్వర్‌రావుకు ఎడమ చేతి కింది భాగం, ఎడమ పక్కలో, ఎడమ చేతి మడమ భాగంలో గాయాలుకాగా, అతని కొడుకు అనిల్‌కు ఎడమ పక్కలో, ఎడమ భుజం ముందు, వెనుక భాగాల్లో కత్తి గాయాలై తీవ్ర రక్తస్రావంకాగా గాయపడిన వారిద్దరిని చికిత్స కోసం సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టమన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి విజేతకు నగదు బహుమతి

**పాపన్నపేట, మే 17, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం దక్కించుకున్నందుకుగాను పాపన్నపేటకు చెందిన విద్యార్థికి జెసి నగేష్, డిఇఒ రాజు చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..గత మూడు నెలల క్రితం పటాన్చెరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 14 బాయ్స్ కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన పాపన్నపేట విద్యార్థి సంకు నర్సింలు కు జెసి నగేష్, డి ఈ ఓ రాజు చేతుల మీదుగా పదివేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు , విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో , పాఠశాల పిడి రమేష్ ,తెలుగు ఉపాధ్యాయులు అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి జెసి నగేష్, డిఇఓ రాజు చేతుల మీదుగా నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

# సింఫనీ పార్క్ హోమ్స్ స్థలాలను పరిరక్షిస్తాం

.. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
.. కాలనీవాసులతో సమావేశం
.. అధైర్యపడవద్దని భరోసా

**పటాన్ చెరు,మే 18,ప్రభాత వార్త :** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింపని పార్క్ హోమ్స్ లో గల కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షి స్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు భరోసా అందించారు. గజం స్థలం సైతం కబ్జా కానివ్వమని తెలిపారు. కాలనీ ఏర్పాటు చేసిన సమ యంలో కాలనీ అవసరాల కోసం ఆరు వేల గజాల స్థలాన్ని సంబంధిత బిల్డర్ కేటాయించడం జరిగిందని, తదనంతరం బిల్డర్ స్వార్థంతో కొందరు వ్యక్తులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఈ అంశంపై హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ ఇటీవల కొందరు ఆ భూమి తమకు రిజి స్ట్రేషన్ చేశారంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నించడం జరుగు తోందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై చర్చించేందుకు ఆదివారం ఉదయం సింఫనీ పార్క్ హోమ్స్ కమ్యూనిటీలో నివసిస్తున్న గృహ యజమానులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు అనుగుణంగా కాలనీ అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని బిల్డర్ కక్కుర్తితో ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయడం చట్టపరంగా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం ఈ స్థలం కాలనీకి చెందుతుందని తెలిపారు. ఈ అంశంలో ఎవరైనా తమ స్థలం అంటూ బలప్రయో గానికి దిగితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చ రించారు. కాలనీ వాసులు ధైర్యంగా ఉండాలని, ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మించడంతోపాటు రామాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను సైతం సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

**ఎమ్మెల్యే జీఎంఆర్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం...**
2016లో కాలనీ ఏర్పాటైన నుండి నేటి వరకు అన్ని అంశాల్లో అండగా ఉంటూ తమ కాలనీకి కుటుంబ పెద్దగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని దిశా కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాసాల సుధాకర్ అన్నారు. కాలనీ అభివృద్ధిలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాత్ర మరువలేనిదని అన్నారు. తాము ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కోసం కేటాయించిన స్థలం అంశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సహకారానికి కాలనీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతిరెడ్డి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, సీఐ వినాయక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, హమీద్, డిఈ కృష్ణవేణి, కాలనీ అధ్యక్షులు సత్తిరాజు,

# శ్రీజల హనుమాన్ ఆలయ కమిటీ ఏర్పాటు

**ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా బిక్షపతి గౌడ్..**
**నర్సాపూర్ మే 17, ప్రభాతవార్త :**
నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో నర్సాపూర్ మెదక్ జాతీయ రోడ్డు పక్కన గల శ్రీ జలహనుమాన్ ఆలయ కమిటీని గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి జల హనుమాన్ ఆలయ కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ కమిటీలో అందరి గ్రామస్తుల సమక్షంలో కాటం బిక్షపతి గౌడ్ ను జల హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జల హనుమాన్ ఆలయ కమిటీ నూతన చైర్మన్ బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు ఆలయ కమిటీ చైరన్ గా తనను ఎన్నుకున్నందులకు గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ కు గ్రామస్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జల హనుమాన్ ఆలయ కమిటీ నూతన చైర్మన్ బిక్షపతి గౌడ్ ఎన్నికైన నేపథ్యంలో ఆయను శాలూవాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తో పాటు హనుమాన్ దీక్ష గురుస్వాములు యాదాగౌడ్., ప్రభు గౌడ్, గుర్రాల మొగులయ్య,గుర్రాల గౌరయ్య, మానయ్య,పట్నం విఠల్,పసరతాల విఠల్‌గౌడ్.శ్రవణ్ కుమార్, విజయ్, నాగేష్, బాలరాజు, సత్యనారాయణ, ప్రసాద్, మానయ్య, వీరయ్య,సహదేవ్,రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు .


పెద్దచింతకుంట గ్రామ శివారులోని జల హనుమాన్ ఆలయ కమిటీ నూతన చైర్మన్ బిక్షపతి గౌడ్‌ఎన్నికైనందున ఆయను శాలూవాతో సన్మానిస్తున్న గ్రామస్తులు


శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## ఎయిమ్స్‌లో ర్యాంకు సాధించిన శ్రీకాంత్

**చిన్నశంకరంపేట,మే 17,ప్రభాతవార్త:** మండల పరిధి గవ్వలపలి పంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల వ్రాసిన నార్కోసెట్ పరిక్షలో (ఎయిమ్స్)లో ఆల్ ఇండియాలో 590వ ర్యాంకు సాధించాడు. నర్సింగ్ ఆఫిసర్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మంగళగిరిలో కాగా ఎయిమ్స్‌లో ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నట్లు శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు, సర్పంచి సిద్దిరాములు ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## మల్లన్న స్వామి ఆదాయం రూ.23,93,13,385

**కొమురవెల్లి, మే 17, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ 2025-26 ఆర్థిక సంవత్సరంలో భక్తులు వివిధ రూపాలలో, హుండీ, ద్వారా రూ.23,93,13,385,54 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. గత యేడాది నికర ఆదాయం కంటే రూ.2,95,19,417,54లు ఎక్కువగా వచ్చినట్లు ఈవో వివరించారు.


దళిత రత్న ఆవార్డు గ్రహీతకు సత్కారం చేస్తున్న దృశ్యం

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

**కొమురవెల్లి, మే 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన తాడూరి ఆనంద్, తాడూరి పరుశురాములు దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆదివారం ఘన సత్కారం చేశారు. ఆనంద్, పరుశరాములు పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరిస్తుండడంతో వారి సేవలను గుర్తించి ప్రభుత్వం దళితరత్న అవార్డుకు అందజేసిందన్నారు. ఈసందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఏఐసిసి ఎస్సీ జనరల్ సెక్రెటరీ సుదర్శన్, సర్పంచ్ అక్కినపల్లి రాజ్యలక్ష్మీ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ ఏసీరెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు గంగుల ఐలయ్య, చింతల కర్ణాకర్,పాకనాటి కిషన్, గుజ్జ రాజయ్య, తాడూరి రమేష్, కమిటీ సభ్యులు తాడూరి మహేందర్, తాడూరి ఆనందం, తాడూరి రాజయ్య, తాడూర పరశురాములు, తాడూరి సలీం,తాడూరి భాస్కర్, రవి,చంద్రం, బాబు, గణేష్, శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, మధు, చంద్రమౌళి, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


గవ్వలపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాజు

## ధాన్యాన్ని తరలించాలి

**చిన్నశంకరంపేట,మే 17,ప్రభాతవార్త:**
ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు విమర్శించారు. ఆదివారం మండల పరిధి గవ్వలపల్లి, అంబాజీపేట కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి సమస్యలు ఎదురు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. లారీలను పంపించి ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని అధికారులను కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**చిన్నకోడూరు, మే 17, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ ములకల వజ్రవ్వ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధియే తన లక్ష్య మన్నారు. గ్రామాబివృద్ధిలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించా లన్నారు. గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు ములకల మల్లేశం, నర్సయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితరులు

## ఆర్థిక సాయం అందజేత

**చిన్నశంకరంపేట,మే 17,ప్రభాతవార్త:** మండల పరిధి శాలీపేట గ్రామానికి చెందిన దుర్గయ్య ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ సత్యంగౌడ్ ఆదివారం బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి సాయం పోచయ్య తదితరులున్నారు.


శాలిపేటలో దుర్గయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

## ఏప్ సెట్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 17, ప్రభాతవార్త :**
ఆదివారం విడుదలైన ఏప్ సెట్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతి కనబరిచారని సంగారెడ్డిలో ఆంటోని సెయింట్ ఆంథోనీస్ కళాశాల చైర్మన్ సల్మాన్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. పది వేల లోపు మూడు ర్యాంకులు, 20 వేల లోపు 8 ర్యాంకులు 30 వేల లోపు 22 ర్యాంకులు సాధించారని తెలిపారు .



అభిషేకాలకు తరలి వచ్చిన భక్తులు. (ఇన్‌సెట్)డిసిఎం సతీమణిని సత్కరిస్తున్న దృశ్యం

## ఎన్కతల ఆలయంలో భారీగా తైలాభిషేకాలు

**మోమిన్‌పేట్, మే 17. ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో గల శనైశ్వర స్వామి కి భక్తులు పెద్ద సఖ్యంలో తైలాభిషేకాలు నిర్వహించారు. శని జయంతిని పురస్కరించుకుని ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 2100 మంది అభిషేకాలు నిర్వహించగా... భక్తులకు ఏ విధమైన ఇబ్బంది రాకుండా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉపముఖ్యమంత్రి సతీమణి నందిని బట్టి కుటుంబ సభ్యులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించిన ఆలయ కమిటి నిర్వాహకులను అభినందించారు. ఈ ఆలయంలో పార్కింగ్ సౌకర్యం, అన్నదానం ఏర్పాటు చేసిన వెంకటగిరి పీఠం, సిరిపురం అఖిల భారత అయ్యప్ప స్వామి సేవా ట్రస్టులను, మంచినీటి సౌకర్యం, పారిశుధ్య సేవలు అందించిన పంచాయతి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించారు. పూజలు అనంతరం ఆమెను ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, ఆలయ కార్య నిర్వాహకులు పాల్గొన్నారు.




ఫర్హీన్‌కు చెక్కు అందిస్తున్న జిల్లా అధికారులు

## టెన్త్ జిల్లా టాపర్‌కి పదివేలు ప్రోత్సాహకం

**దోమ, మే 17, ప్రభాతవార్త:** టెన్త్‌లో జిల్లా టాపర్‌గా నిలిచిన కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఫర్హీన్‌ను జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాదికారి రేణుక అభినందించారు. 600కు 575 మార్కులు సాధించిన ఫర్హీన్ కృషి తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమములో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ అభినందన సభ జరిగింది. ఫర్హీన్‌ను సన్మానించి పదివేలు రూపాయల చెక్కు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమములో దోమ మండల విద్యాధికారి వెంకట్, కిష్టాపూర్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు లాల్యా పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## నేపాలీ దొంగకు స్థానికుల దేహశుద్ధి



**ఘట్‌కేసర్ రూరల్, మే 17, ప్రభాతవార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యంనంపేట్‌లో తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతానానికి యత్నించిన నేపాలీకి చెందిన ఒకరిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. యంనంపేట్‌లోని సాయి తేజ కాలనీలో రాత్రి దాదాపు 11 గంటల సమయంలో నేపాల్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తాళం వేసి ఉన్న ఓ ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి యత్నించారు. గమనించిన స్థానికులు వెంబడించటంతో అక్కడి నుంచి పరారవటానికి ప్రయత్నించారు. వారిలో ఒకరిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మరొక నిందితుడు తప్పించుకుని పారిపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.



వెంకటేశ్వర స్వామి దేవాయలం నూతన కమిటీ సభ్యులు

## శ్రీవారి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**కేశంపేట మే 17 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన అభివృద్ధి కమిటీని గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ చైర్మన్‌గా చిల్వేరు చంద్రయ్య, వైస్ చైర్మన్‌గా గుత్తి రంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కసాబ్ రాజేందర్, సహాయ కార్యదర్శిగా మద్దెల శేఖర్, కోశాధికారిగా ఎర్గమోని చెన్నయ్యను ఎన్నుకున్నారు. దేవాలయ కార్యవర్గ సభ్యులుగా మల్తుంకార్ గోపాల్, సూరమోని సత్యనారాయణ, పల్లాటి కృష్ణయ్య, చిల్వేరు మల్లయ్య, చెదురువెల్లి సుదర్శన్ గౌడ్, వడ్ల జంగాచారి, చాకలి జంగయ్యను ఎన్నుకున్నారు. అనంతరం దేవాలయ కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, మాజీ సర్పంచ్ జంగయ్య, వార్డు సభ్యులు నాగరాజు నాయకులు దిద్దెల జంగయ్య, నారాయణరెడ్డి, ఎర్ర నరసింహ, తోట వెంకటేష్, ముత్యాలు, పద్మోజీ, గోపాల్ రెడ్డి, మాలె నరసింహ, లింగయ్య, శ్రీను, బాలాజీ, మల్లేష్, కమ్మరి కృష్ణయ్య, అంజయ్య, శ్రీశైలం, నారాయణ, లక్ష్మి ్మ నారాయణ, అవ్వారి శ్రీను, రాము, లింగం, అంజి, రాజు, సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థిని అమీనాబేగంను సన్మానిస్తున్న అధికారులు

## మెరిట్ విద్యార్థులు మరింతగా రాణించాలి

**కేశంపేట, మే 17, ప్రభాతవార్త :** కేశంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 581 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థిని అమీనా బేగంను అధికారులు సత్కరించారు. ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలోని విద్యా విజయోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ అమీనా బేగం భవిష్యత్తులో ఇంకా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎమ్ చంద్రశేఖర్, కేశంపేట గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, ప్రధాన ఉపాధ్యాయురాలు విద్యావతి దేవి ఉపాధ్యాయులు గోవర్ధన చారి శంకర్, నరేందర్ రెడ్డి,సిఆర్పి రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అకుంఠిత శ్రమే ప్రగతి మార్గానికి సోపానం

**కొత్తూరు, మే 17, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల చివరి రోజు ఆదివారం పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ కొత్తూరు పాఠశాలలో విద్యా విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అంగుర్ నాయక్ అభినందించి సత్కరించారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన టి. వివేక్, అభిషేక్, ప్రవళిక, ఆకాష్, తెలుగు మాధ్యమ విద్యార్థులు కావలి నందిని, అనూష, శ్రీలతలను ప్రత్యేకంగా అభినందించారు. చౌక్ బాల్ క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించిన శ్రీలక్ష్మి ్మ, అర్చిత, వాలీబాల్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన కార్తీక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. అంకూర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాలను అందుకోగలడని పేర్కొన్నారు. విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రగతి మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రవికుమార్, భగవంతుడు, రాజు, పీడీ నవనీత, సిహెచ్ సుజాత, శిరీష, పద్మజతో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యావారోత్సవాల ముగింపు కార్యక్రమంలో మెరిట్ విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

# కల్వకుర్తికి మణిహారంగా ఫోర్త్ సిటీ

- ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజలకు చేరవేయాలి
- టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, మే17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతమైన పారదర్శక పాలనతో స్వల్పకాలంలోనే అన్ని వర్గాల ప్రజలకు చేరువైందని టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి గడపకు చేరుకుంటున్నాయని, మహాలక్ష్మీ పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గృహాజ్యోతితో 200 యూనిట్ల కరంటుతోపాటు వ్యవసాయరంగ పథకాలను ఆయన ఉదహరించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ళ పథకం నిరుపేదల సొంతింటి కల సాకారం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా అధ్యక్షతన నియోజకవర్గ పార్టీ శ్రేణుల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పార్టీలకతీతంగా అర్హులైన వారికే దరి చేరుతున్నాయన్నారు. ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను ప్రజలకు మరింత చేరువయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులు కట్టబెడుతూ తగిన గుర్తింపు ఇస్తుందని ఆయన వివరించారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన సూదిని రాంరెడ్డిని తెలంగాణ ట్రిబ్యునల్ చైర్మన్ పదవి కట్టబెట్టడం అందుకు నిదర్శనమన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్ సిటీ నిర్మాణంతో దక్షిణ తెలంగాణతోపాటు యావత్తు రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గంకు నాలుగో నగరం మణిహారంలా మారనున్నదన్నారు.

**అభినందన సభను విజయవంతం చేయండి**

తెలంగాణ పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్‌గా నియమితులైన సూదిని రాంరెడ్డికి మే 20న అభినందన సభ ఏర్పాటు చేసినట్లు టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డేన్స్‌లో ఉదయం 11గంటలకు అభినందన సభలో ప్రత్యేకంగా సన్మానిస్తున్నట్లు ఆయన వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల గ్రామ పంచాయతీ సర్పంచులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సభ నిర్వహణపై పలు అంశాలను పార్టీ శ్రేణులతో కలిసి చర్చించారు.

ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పత్యనాయక్, సీనియర్ నాయకులు భట్టు కిషన్‌రెడ్డి, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, జగన్, సుద్దపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య, వస్పుల శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, సర్పంచులు నరేందర్‌రెడ్డి, బిక్యానాయక్, కోఆప్షన్ మెంబర్ ఖాదర్, కృష్ణనాయక్, కాలె మల్లయ్య, ఫరీద్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

## 30న ఆలూరుకు మందకృష్ణ రాక

**చేవెళ్ల, మే 17, ప్రభాతవార్త :** ఈనెల 30న ఆలూరులో మహనీయుల విగ్రహావిష్కరణను పురస్కరించుకుని చేవెళ్ల ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో అంబేద్కర్ యువజన సంఘం నేతలు మహనీయుల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ రానున్నారనని తెలిపారు. గౌరవ అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం, ప్రముఖ రచయిత గోరేటి వెంకన్న తదితరులు హాజరు కానున్నారని చెప్పారు. మండల పరిధిలోని అన్ని సంఘాల వారు, వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, చేవెళ్ల మాజీ ఉప గంగి యాదయ్య, సిపిఐ రామస్వామి, ఎమ్మార్పీఎస్ ఆలూరు గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మహేందర్,అనంత రాములు,పేష్కరి రాజు, రమేష్, సునీల్, తలారి రాజు మోకారం రాజు కుమార్, మైసయ్య, రాజు, బిక్షపతి, బెన్నీ, ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా అవార్డులు ప్రదానం

**ఘట్‌కేసర్, మే 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని యామిని ఎస్ఎస్‌సీలో జిల్లాలో రెండో ర్యాంకు సాధించడంతో జిల్లా కలెక్టర్ మను చౌదరి సత్కరించారు. కలెక్టరేట్‌లో విద్యావా రోత్సవాలలో భాగంగా ప్రతిభా అవార్డు ప్రదానం జరిగింది. ఈసందర్భంగా ఎంఇఓ, ప్రధానో పాధ్యా యులను అభినందించి టాపర్‌గా నిలిచిన విద్యార్థులను సన్మానించారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన యామిని పదవరతగతిలో 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా రాగా జిల్లాలో ద్వితీయ స్థానం పొందింది. ఈసందర్భంగా యామినిని జిల్లా కలెక్టర్ మనుచౌదరి సన్మానించి రూ.10 వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. హెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.




యామినికి నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి



జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దృశ్యం

## జాతి ఐక్యతకు పాటుపడదాం

**శంకర్‌పల్లి, మే 17, ప్రభాతవార్త :** జాతి ఐక్యతకు పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సేవాదళ్ డిస్టిక్ ప్రెసిడెంట్ రమకాంతరావు అన్నారు. శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం యువత ప్రజలు ఏక తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్ హరిత కృష్ణారెడ్డికి శంకర్ పల్లి మండల సేవాదళ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నసిరుద్దీన్ జాతీయ జెండాను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రవీందర్ రెడ్డి, సత్యనారాయణ. శంకర్ పల్లి మండల సేవాదళ్ ఉప అధ్యక్షులు రాఘవేందర్ మరియు పెంట రెడ్డి చెందిప్ప గ్రామం సేవాదళ్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెట్రో ధరలు తగ్గించాలని రాస్తారోకో

**జవహర్ నగర్, మే17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం కీసర సర్కిల్ నాయకులు బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు. ఆదివారం బాలాజీ నగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతం పెంచడం అన్యాయమన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా చార్జీలు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వై. మల్లేష్, సీఐటీయూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకింది అశోక్, సీపీఎం జవహర్ నగర్ డివిజన్ నాయకులు శివన్నారాయణ, కార్మిక సంఘాల నాయకులు డి.నగేష్, చంద్రశేఖర్, కుమార్, నాగరాజు, సూరి, సాయి, రాజు, ఆంజనేయులు, లక్ష్మణ్, బాలరాజు, నరసింహ, లింగమ్మ, పద్మ, స్వామి, రాములు, ఎస్‌కే రంజాన్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

**షాబాద్, మే 17, ప్రభాతవార్త :** చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అన్నారు. పీఎంట్రీటీజీఎంఎస్ షాబాద్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బీపీసీ విద్యార్థిని పి. పూజ 982 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో బీపీసీ గ్రూపులో అత్యుత్తమ ప్రతిభకనబరిచి జిల్లా టాపర్గా నిలవడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి సుశీంద్రరావులు విద్యార్థినికి రూ.10 వేల నగదుతో పాటు ప్రశంసా పత్రంను అందజేశారు. ఇక్కడితో ఆగిపోకుండా ఉన్నత చదువుల్లో కూడా ఇదే ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థిగా చూపించిన క్రమశిక్షణ, పట్టుదల జిల్లాలోనే టాప్ స్థానంలో నిలబెట్టిందన్నారు. వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాల సిబ్బంది, అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి సుశీందర్



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జిల్లేడు చౌదరి గూడ, మే 17, ప్రభాతవార్త:** జిల్లెడ్ చౌదరి గూడ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన మొరంబాయి శ్రీనుకు రూ. 27వేలు, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బంగారు రాములమ్మకు రూ.24,500, వనంపల్లి గ్రామానికి చెందిన కావాలి సునీతకు రూ 15వేలు, సభవత్ శ్రీనుకు రూ.27వేలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.

## లిక్కర్ రాణి వాస్తవాలు తెలుసుకోవాలి..

**తలకొండపల్లి, మే 17, ప్రభాతవార్త :** మాజీ మంత్రి టీ.హరీష్ రావుపై కల్వకుంట్ల కవిత చేసిన విమర్శలు మానుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు విజయకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని జులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కవిత మతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నారన్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీళ్లు రాలేదని విమర్శించటం అర్థరహితమన్నారు. భూగర్భ జలాలు పెరగటంతో రైతులు రెండు నుండి మూడు పంటలు పండించుకోగలుతున్నారని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో మునిగి తేలిన లిక్కర్ రాణికి క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలియవని.. రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిన తండ్రిని లెక్కచేయని కవితకు తెలంగాణా ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి

## పేదలకు సిఎంఆర్ఎఫ్ వరం

**తలకొండపల్లి, మే 17, ప్రభాతవార్త:** నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ (సిఎం రిలీఫ్‌ఫండ్)చెక్కులు వరం లాంటిదని లింగారావు పల్లి సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగారావు పల్లి గ్రామానికి చెందిన వల్లింపుల యాదయ్య అనారోగ్యానికి గురై కార్పొరేటు ఆసు పత్రిలో డబ్బులు ఖర్చు చేశారు. పేదవాడు కావటంతో ఖర్చులు భరించకపోయారు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో ఆసుపత్రి ఖర్చులు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేశారు. ఆదివారం మంజూరు ఐన చెక్కును యాదయ్యకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి, బాల్ రెడ్డి, అంజిరెడ్డి, భాస్కరరెడ్డి, యల మందరెడ్డి, ప్రతాపరెడ్డిలు ఉన్నారు.



## ఎప్ సెట్‌లో షాద్‌నగర్ విద్యార్థుల సత్తా

**షాద్‌నగర్, మే 17, ప్రభాతర్త :** తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఎప్ సెట్ 2026 ఫలితాలలో బైపిసి స్ట్రీమ్‌లో షాద్ నగర్ విశ్వభారతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాలలో ఈ కళాశాల విద్యార్థి ఎం. సుశాంక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో 710 వ ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని పెంచాడు. అదేవిధంగా మరో నలుగురు విద్యార్థులు గౌరవ సింగ్ 5789, టి.సోనీ 9709, జునైరా మెహ్వాష్ 9935, ఎం. అక్షి త 10259 ర్యాంకులను సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శివకుమార్ తో పాటు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



మహా ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

## ప్రతి కార్యకర్త అంకితభావంతో పోరాడాలి

**షాద్‌నగర్, మే 17, ప్రభాతవార్త :** గిరిజన హక్కుల సాధన కోసం ప్రతి గిరిజన నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పోరాడాల్సిన అవసరం ఉందని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ అన్నారు. ఆధ్వర్యంలో చేపట్టనున్న మహ ధర్నాకు సంబంధించిన హైదరాబాద్ మహాధర్నా పేరిట కరపత్రాలను ఆదివారం పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మహాధర్నాను విజయవంతం చేయాలని నేతలను, కార్యకర్తలను, గిరిజన ప్రజలను కోరారు. తాలూకా అధ్యక్షుడు పాతావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన న్యాయ కార్యదర్శి చందర్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఉమ్లా నాయక్, కార్యదర్శి మోహన్, యువజన అధ్యక్షుడు సంజు నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అయోధ్య శ్రీనివాస్, ఆరు మండలాల అధ్యక్షులు రాము నాయక్, బాబు నాయక్, సంతోష్ నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, రామ్ చరణ్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆదర్శం అభినందనీయం

**మేడ్చల్, మే 17. ప్రభాతవార్త :** యాదవులు నిజాయితీకి మారుపేరు అని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన యాదవ సంఘం భవనాన్ని ఆదివారం సంఘం అధ్యక్షులు తోకల లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు నీతి, నిజాయితీగా ఉంటారని, నమ్మిన వారికి ఎల్లవేళలా అండగా నిలుస్తారని తెలిపారు. తాను గతంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించగా సద్వినియోగం చేసుకుని భవనాన్ని నిర్మించుకోవడం సంతోషకరమని అన్నారు. యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో యాదవ భవనం కోసం అడిగిన వెంటనే ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించినందుకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ భాస్కం యాదవ్, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, గ్రామ మాజీ సర్పంచ్ బాబుయాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, కౌన్సిలర్ నిశితా, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్ యాదవ్, సుదర్శన్, బాలు, రఘుపతిరెడ్డి, హరత్‌రెడ్డి, గ్రామ నాయకులు పోచయ్య, సత్తిరెడ్డి, కోల్ల వెంకటేశ్, క్రిష్ణ, సోమేశ్ యాదవ్, హన్మంత్‌రెడ్డి, శశికుమార్, శ్రీకాంత్, యాదవ సంఘం సభ్యులు శ్రీశైలం యాదవ్, సాయికుమార్, వేణుయాదవ్, వెంకటేశ్, సుదర్శన్, క్రిష్ణ, మహేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



పూడూర్‌లో యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**క్రీడా ప్రాంగణాన్ని కాపాడండి**

అందజేశారు. పూడూర్ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 608లో గల స్థలంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని స్థలాన్ని ఇతరులకు ఇవ్వకుండా క్రీడలకు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌యాదవ్, ప్రవీణ్, ప్రశాంత్, నిఖిల్, పరమేశ్, శ్రీనివాస్, శివ, సాయి, ప్రతాప్, మధు, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.